ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

భాషా సాంస్కృతిక శాఖ -29.03.2017 న "హేవలంబి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాల నిర్వహణ గురించి రూ. 5,00,00,000/- లు మంజూరు – పరిపాలన ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయము, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక శాఖ

జి .ఓ .ఆర్ టి. సంఖ్య. 135 తేది :27.03.2017

క్రింది వాటిని పరిశీలించండి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి ఇ.ఫైలు 12021/18/2017 ననుసరించి.

***

ఉత్తర్వులు :

ప్రభుత్వం 29.03.2017 న రాష్ట్ర స్థాయిలో "హేవలంబి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు జరుపుటకై నిశ్చయించింది . ఈ సందర్భంగా దిగువ తెలిపిన కార్యక్రమాలు 29.03.2017 న అమరావతిలోను, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి మరియు ఏ.పి భవన్లలోను జరుగును.

1. పంచాంగ శ్రవణం 2. ప్రఖ్యాత కవులకు సన్మానం, ౩. వివిధ రంగాల ప్రముఖులకు సత్కారం, 4. కవి సమ్మేళనం. సాంస్కృతిక కార్యక్రమాలు, 5. గౌ. ముఖ్యమంత్రి గారి, మరియు గౌరవ మంత్రివర్యుల సందేశం.

2. ప్రతి సంవత్సరం ఉగాది పండుగను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తూ కళాకారులు మరియు ఇతర రంగాలలో ఖ్యాతి గడించిన ప్రముఖులకు గౌ. ముఖ్యమంత్రి వర్యుల వారి చేతులమీదుగా పురస్కారాలును ప్రదానం చేయడం జరుగుతుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు వ్యవసాయ శాఖ కూడా ఈ వేడుకలో పాలుపంచుకుంటాయి.

౩. భాషా సాంస్కృతిక శాఖ 29.03.2017 న వచ్చు "హేవలంబి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు అమరావతిలోను, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి మరియు ఏ.పి భవన్లలోను నిర్వహించుటకు రూ . 5,00,00,000/-లు (అక్షరాల ఐదు కోట్ల రూపాయలు మాత్రమే) మంజూరు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు జారీ చేయడమైనది.

రాష్ట్ర స్థాయి ఉత్సవాల నిర్వహణకు	రూ. 100.00 లక్షల్లో
హంస పురస్కారాలు మరియు ఉగాది పురస్కారాలు ఆహ్వాన పత్రాలు, హంస ప్రతిమలు శాలువలు మొ.	రూ. 68.50 లక్షల్లో
రాష్ట్రేతర ప్రాంతాలలో తెలుగుసంఘాలకు ఆర్థిక సహాయం	రూ. 03.00 లక్షల్లో
ఏ.పి భవన్, న్యూ ఢిల్లీ	రూ. 02.50 లక్షల్లో
ఏ.పి సచివాలయ సాంస్కృతిక సంఘం వారిక	రూ. 01.00 లక్షల్లో

(P.T.O)

13 జిల్లాలు లో ఉగాది ఉత్సవాలకు ఒక్కొక్క జిల్లాకు
రూ 25.00 లక్షలు చొప్పున రూ. 325.00 లక్షల్లో

మొత్తం: రూ. 500.00 లక్షల్లో

4. ఈ ఖర్చును అదనపు నిధులతో దిగువ తెలిపిన ఖాతానుండి భరించవచ్చును: "2205 కళలు, సంస్కృతి-001-నిర్దేశా నిర్వహణలు – జి.హెచ్ (11) – సాధారణ రాష్ట్ర ప్రణాళిక – యస్. హెచ్ (01)- హెడ్ క్వార్టర్స్ ఆఫీస్ – సాంస్కృతిక శాఖ -500-యితర చార్జీలు -503- యితర ఖర్చులు".

5. సంచాలకులు, భాష సాంస్కృతిక శాఖ వారిని ఈ మొత్తం ఏ.సి బిల్ ద్వార డ్రా చేసి, పి.డి ఖాతాలో జమ చేసి వినియోగించ వలసినదిగా తెలపడమైనది. జిల్లా కలెక్టర్లు కూడా వారికి కేటాయించిన మొత్తాలు పి.డి ఖాతాలో జమ చేసి వినియోగించవలెను.

6. అన్ని జిల్లాల కలెక్టర్లు ఉగాది ఉత్సవాలను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయిలలో నిర్వహించ వలసి యున్నది. జిల్లాల కలెక్టర్లువారి జిల్లాల్లో ఉన్న ప్రజాప్రతినిధులును ,ప్రభుత్వ శాఖలను మరియు అన్ని వర్గాలను ఉగాది ఉత్సవాలలో పాల్గొనేటట్లు చెయ్యవలెను.

7. జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా వారిని రాష్ట్ర స్థాయి ఉగాది ఉత్సవాలను నిర్వహించావలసినదిగా కోరుచు సంచాలకులు, భాష సాంస్కృతిక శాఖ మరియు సంబంధిత శాఖలతో సమన్వయము చేసుకోవలసినదిగా తెలియచేయడమైనది.

8. ఈ ఉత్తర్వులు ఆర్థిక శాఖ వారి యు.ఓ. నెం.37027/47/ FMU-GAD.II/2017, Dt.27.03.2017 ఆమోదం ద్వార జారి చేయడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరుమీదుగా జారీ చేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(పూర్తి అదనపు బాధ్యత)

సంచాలకులు, భాష సాంస్కృతిక శాఖ
జిల్లా కలెక్టర్, కృష్ణాజిల్లా
అన్ని జిల్లాల కలెక్టర్లుకు
రెసిడెంట్ కమీషనర్, ఏ.పి భవన్, న్యూ ఢిల్లీ
కార్యదర్శి, ఏ.పి సచివాలయ సాంస్కృతిక సంఘం వారికి
పే అండ్ అకౌంట్స్ ఆఫీస్, విజయవాడ
అకౌంటెంట్ జనరల్, విజయవాడ
భాష సాంస్కృతిక శాఖ మంత్రివర్యుల వ్యక్తిగత కార్యదర్శికి
ఆర్థికశాఖ (B.G. III)
ఆర్థికశాఖ (expr. GAD.II)
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారి వ్యక్తిగత కార్యదర్శికి

//ఉత్తర్వుల మేరకు :: జారీచేయడమైనది //

విభాగాధికారి